క్లుప్తంగా

పోతంగల్ సంత @రూ. 4.67లక్షలు

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలోని వారాంతపు సంత రూ.4లక్షల 67వేల ధర పలికింది. గురువారం వేలం నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన గంధపు గంగారాం వారాంతపు సంతను దక్కించుకున్నారు. రోజు వారి సంతకు నిర్ణయించిన ధర రానందున శనివారానికి వాయిదా వేసినట్లు జీపీ కార్యదర్శి చంద్రకాంత్ పేర్కొన్నారు.

వే బిల్లులు లేకుండా ఇసుకను తరలించొద్దు

బోధన్‌రూరల్: వే బిల్లులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో హెచ్చరించారు. గురువారం బోధన్ మండలంలోని సిద్ధాపూర్ ఇసుక క్వారీని తనిఖీ చేసి ఇసుక రవాణాను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రభుత్వ క్వారీ నుంచి ఇసుక రవాణాపై తనిఖీలు చేపట్టాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇసుకను తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



వర్ని: ప్రజలు పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు సూచించారు. గురువారం వర్ని మండల కేంద్రంలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పోచారం భాస్కర్ రెడ్డి, సాయిలు, సురేశ్, నాయకులు రాజిరెడ్డి, గోపాల్, గఫర్, భారీ, హైమద్, కరీం పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై పోలీసులకు ఫిర్యాదు



నందిపేట్ : మాజీ సీఎం కేసీఆర్‌పై ఆరోపణలు చేసిన ఎంపీ బండి సంజయ్‌పై బీఆర్‌ఎస్ నాయకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న సంజయ్‌పై చర్య తీసుకోవాలని కోరా రు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మచ్చ ర్ల సాగర్, వెల్మల్ రాజన్న, బాలగంగాధర్, బాబు రాజ్ శ్రీనివాస్, దారం సురేశ్, ఎర్రటి మోహన్ బా బు, సాయి, ప్రవీణ్, నాని, సాయిలు దాబా గంగాధర్, రాజశేఖర్, అశోక్, జూల రవి, బుజ్జి, గడ్డంసాగర్, తేజ, సాయిరెడ్డి, ముత్యం, ప్రసాద్ తదితరు లు పాల్గొన్నారు.

తహసీల్దార్ అనుమతితో ఇసుక రవాణా



మాక్లూర్: మండలంలోని వల్లభాపూర్, చిక్లి, గుంజ్లి ఇసుక క్వారీల నుంచి తహసీల్దార్ అనుమతితో ఇ సుక రవాణా గురువారం ప్రారంభమైంది. ప్రభు త్వ ఆదేశాల మేరకు ఇసుకను గ్రామాల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఆర్‌ఐ షఫీ పర్యవేక్షణలో తహసీల్దార్ శేఖర్ ఇచ్చిన 20 వే బిల్లులకుగాను 20 ట్రాక్టర్ల ఇసుకను తవ్వి అభివృద్ధి పనులకు తరలించారు. ఎవరైనా ఇసుకను పక్కదారి పట్టిస్తే సహించేది లేదని తహసీల్దార్ హెచ్చరించారు.

కళాకారులకు సన్మానం



ఆర్మూర్‌టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా ఆర్మూర్‌లో ప్రఖ్యాత చిందు భాగవతం కళాకారులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. అంతరించిపోతున్న చిందు భాగవతం కళను కాపాడేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో నారాయణ గౌడ్, తిరుపతి, జ్ఞాని చావ్లా, శశిధర్ రెడ్డి, చిందు కళాకారులు పాల్గొన్నారు.

నేను.. మీ కమిషనర్‌ను..

- సమస్య చెప్పండి.. పరిష్కరిస్తాం
- 'సాక్షి' ఫోన్‌ఇన్‌లో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు
- సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

హలో.. నేను మీ మున్సిపల్ కమిషనర్‌ను.. మీ పేరు, మీ కాలనీ, మీ సమస్య చెప్పండి అంటూ 'సాక్షి' ఫోన్ ఇన్‌లో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు ప్రజలతో మాట్లాడారు. సమస్యలను విని పరిష్కరిస్తామన్నారు. అనంతరం అధికారులకు సమస్యలు వివరించి, పరిష్కరించాలని ఆదేశించారు.



సాక్షి ఫోన్ ఇన్

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో నెలకొన్న సమస్యలపై గురువారం 'సాక్షి' మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించింది. మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో 'సాక్షి' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలను కమిషనర్ నోట్ చేసుకున్నారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఫోన్ ఇన్ కార్యక్రమం కొనసాగింది.

పట్టణంలోని వివిధ వార్డుల నుంచి అనేక మంది ఫోన్‌ఇన్‌లో తమ కాలనీ సమస్యలను విన్నవించారు. కొంత మంది ప్రజలు సమస్యలు తెలిపిన వెంటనే కమిషనర్ స్థానిక అధికారులను అప్రమత్తం చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.

✤ ఆదర్శనగర్‌లో మురికి కాలువలు తీయడం లేదు. మురికికాలువల నిర్మాణాలు కూడా సరిగా లేకపోవడంతో మురుగు ఖాళీ ప్రదేశంలో వచ్చి చేరుతోంది.
– శ్రావణ్, ఆదర్శనగర్, 25వ వార్డు

■ కాలనీలో మురికి కాలువను తీయిస్తాం. త్వరలోనే నూతన డ్రైనేజీ నిర్మాణాలు చేపడతాం. దోమల నివారణకు కాలనీలో ఫాగింగ్ చేయిస్తాం.

✤ పోచమ్మగల్లీలో కొన్ని రోజులుగా చెత్తబండి రావడం లేదు. అలాగే కాలనీలో ఉన్న ఓ పెద్ద బావిలో అందరూ చెత్తను అందులో వేస్తుండడంతో దుర్వాసన వస్తోంది. – సాగర్, పోచమ్మ గల్లీ

■ కాలనీకి చెత్తబండి ఎందుకు రావడం లేదో తెలుసుకొని తగు చర్యలు తీసుకుంటాం. బావిని పరిశీలించి పూడ్చే విధంగా కృషి చేస్తాం.

✤ దయానంద్‌నగర్‌లో నీటి సమస్య ఉంది. హనుమాన్ గుడి వద్ద ఉన్న ప్రభుత్వ బోరు ద్వారా నీటి సరఫరా అయ్యేలా చూడాలి.
– బండి రాము, దయానంద్‌నగర్, 34వ వార్డు

■ మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

✤ 13వ వార్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. అలాగే ఉదయం తొమ్మిది గంటలకు తాగు నీరు వస్తోంది. 8 గంటలకు వచ్చేలా చూడాలి. – రాము, 13వ వార్డు.

■ మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో సమస్యపై చర్చిస్తాం. ఉదయం 8 గంటలకు మిషన్ భగీరథ నీరు వదిలే విధంగా అనుకూలంగా ఉంటే అందిస్తాం.

✤ 15వ వార్డు రాంనగర్‌లో సగం వరకు మురికి కాలువ నిర్మించి వదిలేశారు. రోడ్డుపై మురికి నీరు వస్తోంది. – సాంబాజీ, రాంనగర్

■ అధికారులను ఘటన స్థలానికి పంపించి తగు చర్యలు చేపడతాం. మిగిలిన మురికికాలువ నిర్మాణ పనులు చేపడతాం.

✤ స్థానికంగా ఉన్న ఓ చికెన్ సెంటర్ షెడ్డుతో ఇబ్బందిగా ఉంది. షెడ్డులో కోళ్లు ఉండటంతో ఎలుకలు, పాములు వస్తున్నాయి.
– రవి, యోగేశ్వర కాలనీ

■ చికెన్ సెంటర్ షెడ్డుకు అనుమతి ఉందా లేదా అని తెలుసుకుంటాం. అనుమతులు లేకుంటే తొలగింలా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: పట్టణంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద అనుమతి లేకుండా సిమెంట్ గోదాం ఏర్పాటు చేశారు. లారీల రవాణాతో కాలనీవాసులు, పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – మనోహర్, మహాలక్ష్మి కాలనీ

కమిషనర్: టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను పంపించి సిమెంట్ గోదాంకు అనుమతి ఉందా లేదా పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

✤ రాంనగర్‌లో మురికికాలువ సమస్య తీవ్రంగా ఉంది. ఓపెన్ డ్రైనేజీలు ఉండడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయి. కాలనీకి చెత్తబండి రావడంత లేదు.
– శీతల్, రాంనగర్

■ కాలనీకి చెత్త బండి వచ్చేలా చర్యలు తీసుకుంటాం. మురికి కాలువల్లో చెత్త వేయకుండా స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా కాలనీవాసులకు అవగాహన కల్పిస్తాం.

✤ 36 వార్డులో కోతుల బెడద తీవ్రంగా ఉంది. బయటికి వెళ్లాలంటేనే భయంగా ఉంది.
– గణేశ్, 36వ వార్డు, గోల్‌బంగ్లా

■ కమిషనర్: సమస్యను ఉన్నతాధికారులతో చర్చిస్తాం. కోతులను పట్టుకొని ఏబీసీ సెంటర్‌కు తరలించేలా చర్యలు తీసుకుంటాం.

✤ పట్టణంలోని నల్లపోచమ్మ ఆలయంకు వెళ్లే సమీపంలో మూల మలుపు వద్ద ప్రమాదకరంగా గుంత ఉంది. ఆలయంకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.
– జగదీశ్, పోచమ్మగల్లి

■ పోచమ్మ కాలనీలో మలుపు వద్ద కల్వర్టు నిర్మాణం త్వరలోనే చేపడతాం. సమస్యను పరిష్కరిస్తాం.

రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తాహెర్

నవీపేట : భారత రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జై బాపు.. జైభీమ్.. జై సంవిధాన్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని అన్నారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్ల స్ఫూర్తితో పరిరక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, జంగిరి రాంచందర్, శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రకుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్ విండోలో ఆడిట్ చేపట్టాలి



పోతంగల్‌లో మాట్లాడుతున్న రియాజుద్దీన్

పోతంగల్: పోతంగల్ విండోలో ఆడిట్ చేపట్టాలని, సంఘ లావాదేవీలు, ఆదాయ వ్యయాలను సలహా కమిటీ, అంతర్గం ఆడిట్ సభ్యులు పరిశీలించాలని పోతంగల్ విశాల సహకార సంఘం సభ్యులు తీర్మానించారు. సంఘం 90వ మహాజన సభ గురువారం అడ్మినిస్ట్రేటివ్ అధికారులు రియాజుద్దీన్, వెంకటేశ్వరరావు అధ్వర్యంలో నిర్వహించారు. గత పాలకవర్గ నిర్లక్ష్యం, సంఘ సీఈవో అలసత్వంతో సహకార సంఘం భారీ నష్టాల్లో కూరుకుపోయిందని కొందరు సభ్యులు లిఖిత పూర్వకంగా జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. నష్టాలకు బాధ్యులపై చర్యల్లో భాగంగా ప్రాథమికంగా పాలకవర్గాన్ని రద్దు చేస్తూ, సీఈవోను తొలగించారు. నాటి నుంచి సంఘ అడ్మినిస్ట్రేటివ్ అధికారులు రియాజుద్దీన్, వెంకటేశ్వరరావు కొనసాగుతున్నారు. ఐతే గతంలో జరిగిన నష్టం, నిధుల దుర్వినియోగం పై పక్కా లెక్క తేల్చడానికి గురువారం నిర్వహించిన మహాజన సభలో తొమ్మిది మందితో సలహా కమిటీని ఏర్పాటు చేశారు. వీరిలో ముగ్గురికి అంతర్గత ఆడిట్ చేయడానికి అధికారాన్ని కట్టబెట్టారు. ప్రతి నెల సంఘ లావాదేవీలు సమీక్షించాలని, రైతులకు అవసరమగు సేవలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవాలని, విచారణలో ఖచ్చితత్వం ఉండేలా చూడాలని సలహా కమిటీని సభ్యులు కోరారు.

విద్యార్థుల హాజరుశాతం పెంచాలి

- బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

రెంజల్ : విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని సాటాపూర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ బడులకు పిల్లలు వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. బడీడు పిల్లలు బడిబయట కాకుండా బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని సూచించారు. పలు సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. చేతి రాత బాగుండేలా జాగ్రత్తలను వివరించాలని అన్నారు. సబ్ కలెక్టర్ వెంట అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ధాన్యం బోనస్ చెల్లింపుల్లో అవకతవకలు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కోటగిరి: కోటగిరి సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం బోనస్ చెల్లింపుల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు ఎముల నవీన్ ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన ధానాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినట్లు రికార్డులు సృష్టించి సన్నరకం ధాన్యం బోనస్ డబ్బులు నొక్కేశారని ఆరోపించారు. దీనికి సంబంధించిన ఆధారం తమ వద్ద ఉన్నాయని అన్నారు. బినామీల ఖాతాల్లో పడ్డ బోనస్ డబ్బులు రికవరి చేయాలని, విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మోహన్‌రావు, గజేందర్, శ్యాం, కాశీరాం, హవగిరిరావు దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పీపీ ఎక్స్‌పో

పెర్కిట్: మామిడిపల్లిలో ఉన్న నలంద హైస్కూల్‌లో గురువారం పీపీ ఎక్స్‌పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యనభ్యసించే విద్యార్థులు డాక్టర్, ఇంజినీర్, పోలీస్, రైతుల వేషాధారణలో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ విద్యా బోధనను సద్వినియోగం చేసుకోవాలి



బాల్కొండ: ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) విద్యా బోధనను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రాజేశ్వర్ పేర్కొన్నారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న ఏఐ విద్యా బోధన తరగతులను గురువారం పరిశీలించారు. ఆయన వెంట హెచ్‌ఎం రాజేశ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

గోదాముల నిర్మాణం చేపట్టాలి

నవీపేట: నవీపేట సొసైటీ పరిధిలోని గ్రామాల్లో ఎరువుల గోదాములను నిర్మించేందుకు పాలకవర్గ ప్రతినిధులు, సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. సొసైటీ చైర్మన్ అధ్యక్షుడు న్యాలకంటి అబ్బన్న అధ్యక్షతన గురువారం మహజన సభ నిర్వహించారు. పలు అంశాలపై చర్చించి సభ్యులు తీర్మాణాలు రూపొందించారు. ధర్యాపూర్ రైల్వే గేటు మరమ్మతుల నేపథ్యంలో రాంపూర్, ఎలికే ఫారం, ఫతేనగర్ రైతుల సౌకర్యార్థం అనుకూల ప్రదేశంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తీర్మాణించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్, డైరెక్టర్లు కాంతం రెడ్డి, గంగాధర్‌రెడ్డి, గణేశ్, రాము, గోపి, సీఈవో మహేశ్‌గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



బోధన్‌రూరల్: పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ ఉద్మీర్ లక్ష్మణ్ గురువారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చీల శంకర్, సొసైటీ సీఈవో ఉమాకాంత్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

'స్థలం' కొలిక్కి వచ్చేనా..!



రెవెన్యూ అధికారులు కేటాయించిన స్థలం

- ముప్కాల్ పీహెచ్‌సీ భవన నిర్మాణానికి కొలిక్కి రాని స్థలం
- ఇరిగేషన్ శాఖ అనుమతి కోసం ఎదురుచూపు

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో పీహెచ్‌సీ భవన నిర్మాణం చేపట్టేందుకు కావాల్సిన స్థలం కొలిక్కి రావడం లేదు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన మండలాల్లో భాగంగా ముప్కాల్ నూతన మండల కేంద్రంగా ఏర్పడింది. దీంతో మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండాలని గత ప్రభుత్వం రూ. 1.43 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఏడాదిన్నర కాలంగా స్థలం కోసం అధికారులు వెతుకుతూనే ఉన్నారు. కానీ స్థలం ఇప్పటికి కొలిక్కి రావడంలేదు. గత మూడు నెలల క్రితం నిజాంసాగర్ కాలువ పక్కన ఉన్న ఒక ఎకరం 20 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు కేటాయించారు. కానీ ఇరిగేషన్ అధికారుల అనుమతి కోసం ఎదురుచూపు తప్పడం లేదు. రెవెన్యూ అధికారులు కేటాయించిన స్థలంలో కొంత భాగం ఇరిగేషన్ స్థలం ఉండటంతో పరిస్థితి మొదటికొచ్చింది. నిధులు రెండేళ్లుగా మూలుగుతున్నాయి. ప్రస్తుతం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌తో కలిపి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. నిధులు మంజూరైన పీహెచ్‌సీకి స్థలం కేటాయింపు వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సబ్ సెంటర్ పరిస్థితి అంతే..

మెండోరా మండలం బుస్సాపూర్‌లో హెల్త్ సబ్ సెంటర్ పరిస్థితి అంతే ఉంది. స్థలం కేటాయింపులో వివాదం తలెత్తడంతో రెండేళ్లుగా పనులు ప్రారంభం కాలేదు. ఎట్టకేలకు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదుట ఉన్న స్థలాన్ని కేటాయించారు. కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. సబ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20 లక్షల నిధులను కేటాయించింది.

స్థలం కేటాయింపు జరుగుతోంది

ముప్కాల్‌లో పీహెచ్‌సీ భవనం నిర్మాణానికి స్థలం కేటాయింపు ప్రక్రియ జరుగుతోంది. ఎకరం 20 గుంటల భూమిని కేటాయించారు. ఇరిగేషన్ అధికారుల అనుమతి పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తాం.

– డాక్టర్ రాకేశ్, వైద్యాధికారి

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో రూ. 40 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, నాయకులు రవి, గంగారెడ్డి, బుచ్చిమల్లయ్య, గడ్డం నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు హైదరాబాద్‌లో పెన్షనర్ల ధర్నా

బోధన్: ఈపీఎస్ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి శుక్రవారం హైదరాబాద్‌లోని ఈపీఎఫ్‌వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఈపీఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అద్దంకి ఉషాన్ గురువారం పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, వివిధ కార్పొరేషన్లల్లో పని చేసిన విశ్రాంత ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం నెలకు రూ. 9 వేల పెన్షన్, డీఏ ఇవ్వాలని డిమాండ్‌తో ఆందోళన కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈపీఎస్ పెన్షనర్స్‌పై వివక్షత చూపుతోందని అన్నారు. ధర్నా కార్యక్రమాన్ని పెన్షనర్స్ అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సినిమాలు

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 వీర ధీర శూరన్ పార్ట్-2(తెలుగు)-9.45, 1.05, 7.30, 10.50, కోర్ట్(తెలుగు)-4.25

స్క్రీన్-2 మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.25, రాబిన్‌హుడ్(తెలుగు)-1.10, 4.20, 7.30,10.40

స్క్రీన్-3 ఎల్-2 ఎంపురాన్-10.00, 4.20, 10.40, మ్యాడ్ స్క్వేర్-1.35, 7.55

స్క్రీన్-4 రాబిన్‌హుడ్(తెలుగు)-10.00, కోర్ట్-1.10 మ్యాడ్ స్క్వేర్-4.15, 10.35

మాంసం ధరలు(రూ..)

చికెన్	ధరలు (కిలోకు)		
స్కిన్‌లెస్	160	డ్రెస్సెడ్	140
		లైవ్	90
		మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,800	వెండి(కిలో)	1,04,000
22 క్యారెట్స్	83,805		

– నిజామాబాద్ బిజినెస్

అడుగడుగునా లీకేజీలే..!

- పోచంపాడ్ కాలనీకి నీరు సరఫరా చేసే పైప్‌లైన్ దుస్థితి
- పైప్‌లైన్ వేయాలని కాలనీవాసుల డిమాండ్

బాల్కొండ: ఎస్సారెస్పీ నుంచి పోచంపాడ్ కాలనీకి నీటి సరాఫరా చేసే పైపులైన్ లీకేజీ మయంగా మారింది. దీంతో నీరు పూర్తిగా కలుషితమవుతోంది. కాలనీ నిర్మాణ కాలంలోనే నీటి సరాఫరా కోసం ప్రాజెక్ట్ నుంచి సిమెంట్‌పైపులతో పైపు లైన్ వేశారు. ఈ పైపులైన్ ద్వారా నేరుగా ప్రభుత్వ కార్వర్టర్లకు సరాఫరా అవుతుంది. 60 ఏళ్ల క్రితం వేసిన పైపులైన్ కావడం, పూర్తిగా సిమెంట్ పైపులు వేయడంతో భారీ లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో నీరు కలుషితమై సరాఫరా అవుతోంది. ప్రజలు రోగాల భారీన పడే ప్రమాదం ఉంది. పైపులైన్ మరమ్మతులు చేపట్టే బదులు నూతన పైపులైన్ వేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాజెక్ట్ అధికారులు కాలనీని పూర్తిగా జీపీకి అప్పగించక పోవడం కూడా సమస్యగా ఉందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. కాలనీని పూర్తిగా జీపీకి అప్పగిస్తే అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



పోచంపాడ్ కాలనీలో లీకేజీ అవుతున్న నీరు

జీపీ నుంచే చేపట్టాలి

ప్రాజెక్ట్ నుంచి కాలనీకి నీటి సరాఫరాకోసం వేసిన పైపులైన్ నిర్వహణ జీపీ నుంచే చేపట్టాలి. ఇది వరకే జీపీకి నిర్వహణ బాధ్యత అప్పగించాం. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను. లీకేజీలు ఎక్కువగా ఉన్న మాట వాస్తవమే.

– అక్తర్, ఏఈఈ, ఎస్సారెస్పీ